## క్లుప్తంగా

### రూ.లక్ష విరాళం



భూపాలపల్లి రూరల్: మోరంచపల్లి వరద బాధితుల సహాయార్థం భూపాలపల్లి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం తరఫున సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ భవేష్ మిశ్రాకు రూ.లక్ష చెక్కును సంఘం నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాలవేని రాంబాబు, కార్యదర్శి రాములు, నరేష్, కరుణాకర్, రాజు, శ్రీకాంత్, వినోద్, సాయిచరణ్, దేవేందర్, హేమంత్, నరేష్, స్వామి సృజన్ పాల్గొన్నారు

### ఆర్టీసీ బస్సు నడపాలి



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దులపల్లికి భూపాలపల్లి డిపో ఆర్టీసీ బస్సును నడిపించాలని గ్రామస్తులు సురేందర్, నిట్టూరి రాకేష్‌లు డిపో మేనేజర్ ప్రతిమరెడ్డికి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. కాళేశ్వరం మీదుగా మద్దులపల్లి వయా నాగేపల్లి, చంద్రుపల్లి గ్రామాలకు బస్సు నడిపించి తమ రవాణా కష్టాలు తీర్చాలని వినతిలో పేర్కొన్నారు. డీఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

### వినతిపత్రం అందజేత



చిట్యాల: డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇప్పించాలని కోరుతూ మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన దళితులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ.. తిర్మలాపూర్‌కు గ్రామానికి చెందిన నిరుపేద దళితులమైన తాము గ్రామ శివారులోని బోడుగుట్టపై నివాస స్థలాలు ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. కాగా, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదకు నీరు చేరడంతో అనేక ఇబ్బంది పడ్డామని తెలిపారు. తమకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరారు.

### పాఠ్య పుస్తకాల పంపిణీ



మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను కళాశాల అధ్యాపకులు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠ్య పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదుకోని చదువుల్లో రాణించి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవీందర్, ప్రవీణ్, నరేందర్ తదితరులు ఉన్నారు.

### అభయం ఏది..?

భూపాలపల్లి రూరల్: వరదలతో నష్టపోయిన మోరంచపల్లి గ్రామస్తులకు ప్రభుత్వం పరిహారం విషయమై ఎలాంటి అభయం ఇవ్వడం లేదని బీజేపీ వరంగల్ పార్లమెంట్ కో–కన్వీనర్ చాడ రఘునాథరెడ్డి అన్నారు. సోమవారం మోరంచపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం వద్ద ఉన్న రూ.914కోట్ల జాతీయ విపత్తు నిధులతో బాధితులను ఆదుకోవాలన్నారు. వరదకు గురైన ఇంటికి పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అంటువ్యాధులు రాకుండా గ్రామంలో నెలరోజుల పాటు శానిటేషన్ పనులు కొనసాగించాలని కోరారు.

### సమస్యల పరిష్కారానికి కృషి

ఏటూరునాగారం: గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటీడీఏలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వినతులు స్వీకరించారు. ఖానాపురం మండలం నాజీతండాలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని బాదావత్ బాలకిషన్ పీఓను కోరారు. గోవిందరావుపేట ప్రాజెక్టునగర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో డ్యామేజ్ అయిన పనులు ఇప్పించాలని ఎం రవి వినతిలో కోరారు. చిన్నబోయినపల్లిలో సీసీ రోడ్డు నిర్మించాలని మైపతి సంతోష్ కోరారు. 26 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి ఆయా సెక్టార్ అధికారులకు బదిలీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, జీసీసీ డీఎం ప్రతాప్‌రెడ్డి, ఎస్‌ఓ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



కాటారం: రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



మొగుళ్లపల్లి: దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న గండ్ర సత్యనారాయణరావు

కాటారం: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అన్నారం బ్యాక్ వాటర్, వరదల కారణంగా పంటలు నీట మునిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోని నష్టపరిహారం చెల్లించాలని మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. కాటారం మండలం దామెరకుంట, గుండ్రాత్‌పల్లి గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పర్యటించారు. నీట మునిగి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించి రైతులతో మాట్లాడారు. నీట మునిగిన, ఇసుక మేటలు వేసిన పొలాల్లో సర్వే నిర్వహించి వెంటనే రైతులకు తక్షణ సాయం అందజేయాలని అన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు దెబ్బతినడంతో విద్యుత్ అంతరాయం ఏర్పడిందని యుద్ధప్రతిపాదికన అధికారులు మరమ్మతు చర్యలు చేపట్టాలని తెలిపారు. గండిపడిన చెరువులకు మరమ్మతు చర్యలు చేపట్టాలని గత ఏడాది నుంచి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఈ ఏడాది రైతులకు సరైన సమయంలో సాగు నీరందలేదని ఆరోపించారు. సర్పంచ్ రఘువీర్, వైస్ ఎంపీపీ చీర్ల తిరుమల, మాజీ ఎంపీటీసీ శంకర్‌గౌడ్, మాజీ ఎంపీపీ రాజనర్సు, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు వంశీవర్ధన్, డీసీసీ ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, నాయకులు కారెంగుల తిరుపతిగౌడ్, చీర్ల తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

మొగుళ్లపల్లి: భారీ వర్షాలతో నష్టపోయిన ప్రతీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి అన్నివిధాలా ఆదుకోవాలని టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని పోతుగల్, ఇప్పలపల్లి, పెద్దకోమటిపల్లి, గణేష్‌పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరద ముంపు బాధితులకు తక్షణ సాయం కింద రూ.50 వేలు, ఇళ్లు కోల్పోయిన వారికి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రహదారులను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేసి, రాకపోకలను పునరుద్ధరించాలన్నారు. లింగారావు, ప్రకాశ్‌రావు, నీల రాజు, నడిగోటి రాము, మహేందర్, చంద్రయ్య, సమ్మయ్య, సదయ్య, సాగర్ ఉన్నారు.

**ప్రతి కుటుంబానికి అండగా ఉంటా..**

చిట్యాల: మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లి వరద బాధితులకు అండగా ఉంటానని పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం మండలంలోని వెంకటేశ్వర్లపల్లిలోని ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, దుప్పట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలకు అతీతంగా వరదలతో నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, ఎంపీటీసీ దబ్బెట అనిల్, నాయకులు మూల శంకర్ గౌడ్, యండి . రుక్మోద్దీన్, నల్లా రాజిరెడ్డి, గన్నారపు సదయ్య, పీసరి రాజేష్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు సరుకుల పంపిణీ



రామకిష్టాపూర్(వి)లో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

టేకుమట్ల: మండలంలోని చలివాగు పరివాహక గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల్లో చిక్కుకున్న సుబ్బక్కపల్లి అంకుషాపూర్, టేకుమట్ల, గుమ్మడవెల్లి, రామకిష్టాపూర్(వి), ఎంపేడు గ్రామాల వరద బాధితులకు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, గండ్ర గౌతమ్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 25కిలోల బియ్యంతో పాటు, రూ.500 నగదు అందించారు. వరద బాధితుల సహాయార్థం జీఎంఆర్ ట్రస్టుకు సూర్య కుటీర్ ట్రస్టు చైర్మెన్ హర్ష, ఎన్‌ఆర్‌ఐ కంచరకుంట్ల శ్రీధర్‌రెడ్డి రూ.2లక్షలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ పోతనవేని ఐలయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కందుల విజయదేవరాజ్, పండుగ శ్రీను, పొలాల సరోత్తంరెడ్డి, ఆకినపల్లి సంధ్య, అడగాని లతారా మారావు, కొలిపాక రాజయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సట్ల రవిగౌడ్, ఆకునూరి తిరుపతి, ఎంపీటీసీలు పెరుమాండ్ల మొగిళి, గందం సారయ్య, లచ్చిరెడ్డి, ఆది రఘు, ఉన్నారు.



ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి రూ.50వేలు విరాళంగా అందిస్తున్న సాయికుమార్

**సాయికుమార్ రూ.50వేల విరాళం**

మోరంచపల్లి వరద బాధితులకు అండగా నిలిచేందుకు బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు సాంబారి సాయికుమార్ రూ.50వేలు విరాళంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి అందించారు.

# జెండా పండుగ నిర్వహించాలి



మాట్లాడుతున్న రాజేందర్

పలిమెల: ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివాసీ గ్రామాల్లో ఈనెల 1 నుంచి 15 జెండా పండుగ నిర్వహించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసీలు ఏ దేశంలో ఉన్నా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారన్నారు. ఒకే జీవన విధానం కలిగి సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కలిగి ఉన్నారన్నారు. ఆదివాసీలు పరస్పరం సహకరించుకోని అభివృద్ధి చెందాలంటే ఒక వేదిక ఉండాలనే ఐక్య రాజ్య సమితి కేటాయించిన ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి పెద్ది శేఖర్, నాయకులు సూదుల శ్రవణ్, చింతల అశోక్, కాపుల రాజు, కొవ్వూరి నవీన్, తమ్మడి రవీందర్, అరుణ్, రామ్మూర్తి, రాజు, నవీన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



పనులను పరిశీలిస్తున్న అధికారులు

కాటారం: కాటారం గ్రామ పంచాయతీ పరిధిలో సోమవారం అధికారులు పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. పంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుండటంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం ఎక్కడికక్కడ లోపించింది. ప్రధాన కూడలి చెత్తాచెదారంతో అస్తవ్యస్తంగా తయారై ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో ఎంపీఓ ఉపేంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్ ప్రైవేట్ కూలీలతో పారిశుద్ధ్య పనులను చేయించారు. ప్రధాన రహదారుల వెంట చెత్తను తొలిగింపజేసి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. 25 రోజుల తర్వాత కొంత మేర పారిశుద్ధ్య పనులు కొనసాగడంతో ప్రజలకు కొంత మేర ఉపశమనం పొందారు. ప్రజలు, దుకాణదారులు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సంచుల్లో వేసి ఇళ్లు, దుకాణాల ఎదుట ఉంచాలని గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా వాటిని తీసుకెళ్తామని పంచాయతీ కార్యదర్శి షగీర్‌ఖాన్ తెలిపారు. పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉన్నందున పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలకు సహకరించాలని కోరారు.

# ‘గాలికుంటు’ టీకాలు తప్పనిసరి



రేగొండలో టీకా వేస్తున్న ఏడీ వెంకన్న



మహదేవపూర్‌లో..

టేకుమట్ల(రేగొండ): వర్షాకాలంలో పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఏడీ వెంకన్న అన్నారు. సోమవారం రేగొండ మండల కేంద్రంలో పశు వైద్యాధికారి మైథిలీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎద్దులు, గేదెలు, మూడు నెలలు దాటిన దూడలకు గాలికుంటు టీకాలను వేశారు. గాలికుంటు సోకడం వల్ల మేత మేయకుండా బలహీన పడతాయన్నారు.

మహదేవపూర్: మండలంలోని బొమ్మాపూర్, రాపెల్లికోట గ్రామల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు పశు వైద్యాధికారి మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం వేశారు. రెండు గ్రామల్లో 150 ఎద్దులు, 130 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు.

# తెగిన రోడ్డుపై పట్టింపేది?



ధ్వంసమైన గోరికొత్తపల్లి-కోనరావుపేట ప్రధాన రోడ్డు

టేకుమట్ల(గోరికొత్తపల్లి): ఇటీవల భారీ వర్షాలకు గోరికొత్తపల్లి మండలంలోని కోనరావుపేట శివారు యాసిన్ చెరువు తెగిపోవడంతో భారీ వరదలకు గోరికొత్తపల్లి–కోనరావుపేట–రేగొండ ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. రాకపోకలు పూర్తిగ నిలిచి పోయిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని మండల ప్రజలు వాపోతున్నారు.నాలుగు రోజులైనా ధ్వంసమైన రోడ్డుపై స్పందించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయంలో ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతు చేయించాలి మండల ప్రజలు వేడుకుంటున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



టేకుమట్ల: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీపీయూఎస్ నాయకులు



కాటారంలో..

టేకుమట్ల: రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ మండల అధ్యక్షుడు గంపల స్వామి కోరారు. ఈ మేరకు తహసీల్దార్ రామారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం స్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోవడంతో ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థులు సైతం తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందించలేదన్నారు. పాఠశాలల్లో స్కావేంజర్లను తొలగించడంతో విద్యార్థులే తరగతి గదులను శుభ్రం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకునే విద్యార్థులు పాఠశాలల్లో పని చేయాల్సిన దుస్థితిని ప్రభుత్వం గుర్తించి వెంటనే స్కావేంజర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే 317 జీఓ వల్ల ఉపాధ్యాయ దంపతులు వేర్వేరు జిల్లా లో పని చేస్తున్నారని, అందుకు జీఓను సరి చేసి స్పౌస్ విధానంలో ఒకే జిల్లాలో ఉపాధ్యాయ దంపతులు పని చేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కుడికాల శ్రీనివాస్, జిల్లా బాధ్యులు వంగ సాగర్, తోడేటి సధాకర్, భీమన్న, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాటారం: విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టీపీయూఎస్) ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నయాబ్ తహసీల్దార్ రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అత్యంత ఆర్భాటంతో మన ఊరు–మన బడి పేరుతో డాంబికాలకు పోతుందని నాణ్యతా లోపంతో పనులు ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థుల సమోదుకు అనుగుణంగా 1,23,000 మంది ఉపాధ్యాయులు అవసరం ఉండగా కేవలం 95వేల మందితో ప్రభుత్వం కాలం వెల్లదీస్తుందన్నారు. పీఆర్సీ కమిటీ వేసి మధ్యంతర భృతి వెంటనే చెల్లించాలి, పెండింగ్‌లో ఉన్న అన్ని డీఏలను వెంటనే ప్రకటించాలి, సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 5న జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నా, ఆగస్టు 19న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. టీపీయూఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటల పరిశీలన



బొప్పాయి పంటను పరిశీలిస్తున్న సునీల్‌కుమార్

టేకుమట్ల(రేగొండ): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రేగొండ మండలం రామన్నగూడెంలోని శ్రీరాముల రఘుపతికి చెందిన బొప్పాయి తోట పూర్తిగా ధ్వంసం అయింది. దీంతో భాగిర్తిపేట శివారులోని బాధితుడి బొప్పాయి తోటను సోమవారం డివిజనల్ ఉద్యాన అధికారి సునీల్‌కుమార్ సోమవారం పరిశీలించారు. అలాగే తిరుమలగిరి, నిజాంపల్లిలో ధ్వంసమైన అరటి తోటలను పరిశీలించి మాట్లాడారు. ఉద్యాన పంటల నష్టాన్ని అంచనా వేసి పైఅధికారులకు నివేదిక పంపిస్తామన్నారు. నష్టపోయిన రైతులకు తప్పని సరిగా పరిహారం అందేలా కృషి చేస్తామని భరోసా కల్పించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పంట నష్టాలను అంచనా వేసి నివేదికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలకు విప్ జారీ

భూపాలపల్లి అర్బన్: మహదేవపూర్ మండల పరిషత్ అధ్యక్షురాలు(ఎంపీపీ)పై రేపు(బుధవారం) చేపట్టనున్న అవిశ్వాస తీర్మానంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎంపీటీసీలు పాల్గొనకుండా ఉండాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు అయితే ప్రకాశ్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఆర్‌ఎస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలో ప్రవేశపెట్టనున్న తీర్మానంలో అనుకూలంగా వారికి కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎంపీటీసీ సభ్యులు పాల్గొకుండా తటస్థంగా ఉండాలన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి ‘శాలసిద్ధి’

భూపాలపల్లి అర్బన్: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శాలసిద్ధి కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని జిల్లా ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి రాంకుమార్ తెలిపారు. జిల్లాలోని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన 31 పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సహాయక ఉపాధ్యాయులతో సోమవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ రాంకుమార్ మాట్లాడుతూ.. పాఠశాలల సమగ్ర స్వరూపాన్ని తెలియజేసేందుకు కేంద్రం ప్రభుత్వం శాలసిద్ధి కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శాలసిద్ధి వెబ్‌సైట్‌లో పాఠశాలల సమగ్ర స్వరూపానికి సంబంధించిన వివరాలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలన్నారు. ఈ మేరకు రాష్ట్రస్థాయిలోని పాఠశాలలకు ర్యాంకులను కేంద్రం ప్రకటించనుందన్నారు. ఏఎంఓ కాయిత లక్ష్మణ్ మాట్లాడుతూ... 46 ఉప అంశాలు 7 విభాగాలకు సంబంధించిన పూర్తి వివరాలను తగిన సాక్ష్యాలతో ఈ నెల 31వ తేదీ లోపు పూర్తి వివరాలను నమోదు చేయాలన్నారు. దీని ఆధారంగానే కేంద్రం, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ బడుల్లో వసతుల కల్పన, నిధుల మంజూరుకు ప్రాధాన్యత ఇవ్వనుందన్నారు. జిల్లాలో విద్యార్థులు ఎక్కువగా ఉన్న 31 ప్రభుత్వ పాఠశాలలను పైలెట్ ప్రాజెక్టు కింద విద్యాశాఖ ఎంపిక చేసిందన్నారు. ఇందులో 15 ప్రాథమిక, 5 ప్రాథమికోన్నత, 11 ఉన్నత పాఠశాలలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు ఏ కిషన్‌రావు, రాజగోపాల్, కర్ణాకర్, రిసోర్స్ పర్సన్లు రామకృష్ణ, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కాటారం: ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కాటారం ప్రొబేషనరీ ఎస్సై ప్రసాద్ అన్నారు. మండలంలోని చింతకాని క్రాస్, కొత్తపల్లి, గిరిజన బాలుర సంక్షేమ కళాశాలలో సైబర్ నేరాలపై సోమవారం అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు పంపే సందేశాలు, ఆన్‌లైన్ లింకులకు స్పందించి మోసపోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న మిత్రులు

చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోశాల సతీష్ కూతురు గతంలో కుమారుడు ఇటీవల మృతి చెందారు. దీంతో సతీష్‌తో కలిసి 1989లో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు బాధిత కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ.29 వేల ఆర్థిక సాయం అందజేశారు. డాక్టర్ డి.విజయ్ కుమార్, ఎండీ రబ్బానీ, ఆది రఘు, మూల శంకర్‌గౌడ్, కె.ప్రమోద్, జి.రాంరెడ్డి, రాజిరెడ్డి, మల్లారెడ్డి, అమర్‌నాథ్ రెడ్డి, రోషన్న, భద్రయ్య, రాజయ్య, వెంకట్, ప్రతాప్‌రెడ్డి, కృష్ణమూర్తి, బుజ్జన్న, శివశంకర్, దేవేందర్, బుచ్చిరెడ్డి, నిరంజన్, రాఘవారెడ్డి, శంకర్, సదానందం, శ్రీనివాస్ ఉన్నారు.